మనసున మల్లెలు

మల్లెలూ వెన్నెలా. మంచితనానికీ, స్వచ్ఛతకీ చిహ్నాలుగా భావిస్తాం...

కొందరు మాటల్లో మల్లెలు వెదజల్లుతారు. కొందరు నవ్వుల్లో వెన్నెల చిలికిస్తారు... వాళ్ళని చూసి "అదృష్టవంతులు సుమా! వీళ్ళు" అనుకుంటాం. బాహ్యసౌందర్యాన్ని మాత్రమే చూసి తృప్తిపడగల క్షేత్రంలో; మల్లెపొదలలోనే మల్లెపూలు కనిపిస్తాయి. మామిడి కిగలలోనే మల్లెలు కనిపిస్తాయి... కానీ, మల్లెలు, అవిమాత్రమే కాదు...

అందమైన మనస్సు విరబూసిన మల్లెపొదలాంటిది. ఈ సంగతి ఎంతమంది గుర్తించగలరు? మల్లిపువ్వులాంటి మనసనగానే తక్షణమే జ్ఞాపకంవస్తుంది మా మాలిని..

మాలిని అందమైన అమ్మాయి. ఆ అమ్మాయి మాటల్లో తేనెలు వాగుల్లో ప్రవహిస్తాయి. ఆ అమ్మాయి నవ్వులో వెన్నెలలు వానలై వర్షిస్తాయి...

మధ్యతరగతి జీవితంలో మునుగుతూ, తేలుతూ, నిన్నో జీవితసమస్యల మధ్య పడుతూ, లేస్తూ, కూడా మాలిని ఎప్పుడూ నవ్వుతూ వుంటుంది. ఆ అమ్మాయి జీవితంలో, బియ్యం కొనడానికి డబ్బు అప్పుదొరకని ఇరవై అయిదో తారీఖులూ; వెంకటగిరి జరీ రెమీద కోరిక అలానే మిగిల్చి తిమదారిన తాము వెళ్ళిపోయిన "బోనసు" ఇచ్చిన నేలూ; పిల్లవాడికి పాలడబ్బా కొనలేక పోయి "ఈ ఒక్క పూటకీ మామూలు గోదెపాలు పోసి ఎంత" అనుకునే అమవస రేళలూ; లేవనీ కాదు...

అన్నీవున్నాయి... అయినా మాలిని ముఖంమీద దీనత నేనెప్పుడూ చూడలేదు. ఆ పెదవులు చిరనవ్వులని విడిచి పెట్టవు...

ఆ చిరునవ్వుల వెలుగుల్లో ఆమె మెడలో లేని రత్నాలహారాలు మనకి కనిపిస్తాయి...

మాలిని సిగలో మల్లెలు లేవు... కానీ ఆమె మనస్సునిండా మల్లెలే...

జీవితం వెలుగునీడల కలయిక అనీ, జీవితం రంగురంగుల ఇంద్రధనుస్సువంటిదనీ మనందరికీ తెలుసు...

పి. సత్యవతీదేవి

కష్టాలూ, సుఖాలూ, మంచీ చెడూ,— అన్నీ ఒకదాని వెంట ఒకటి తిరుగుముని వచ్చి మనని ఉక్కిరి బిక్కిరి చేసి కాలగర్భంలో లీనమైపోతాయి...

చివరికి మనకి మిగిలేదేమిటి? ఈ ప్రశ్న చాలా బరువైంది...

"వివిధ రకాల అనుభూతులతో నిండిన మన జీవితం సుఖప్రదమే సుమా!" అనే తృప్తి చివరికి మిగిల్చుకోడానికి మనమేం చెయ్యాలి? మన మనస్సులో అందమైన మల్లెచెట్టుని పెంచి, నీరుపోసి వృద్ధిచేసి పుష్పింపజేయాలి. ఆ మేలుజాతి మల్లెలు దశదిశలా పరిమళం వెదజల్లాలి .....

అసూయా, ద్వేషం పెరిగిన మనస్సు ముళ్ళపొద లాంటిదైతే, జాలి, సహనం, సంతృప్తి, ప్రేమా పెరిగినమనస్సు మల్లెపొదలాంటిది.

జాలీ, సహనం మొదలైనవన్నీ స్త్రీకి సహజంగా వచ్చే సుగుణాలని చెబుతారు గానీ, ఇవి స్త్రీకేకాదు పురుషుడికూడా జన్మతః అలవడే ఉత్తమ సంస్కార చిహ్నాలు. వారు వారు పెరిగిన పరిసరాలను బట్టి వృద్ధిచెందే మంచిగుణాలు.

మనస్సు చంచలమైనంటాగా. అవును... అది గాలిలో ఊగే చిగురుటాకు వంటిదీ, గాలి ఎటువీస్తే అటు కదులుతుందనీ అంటారు...నిజమే మరి! కానీ, ఆ మనస్సుకి శిక్షణ ఇచ్చినపక్షంలో బుద్ధిమంతురాలిలా మెసలుకుంటుంది. కాదంటారా?

శరీరం సరిగ్గా పనిచేసి, ఆరోగ్యంగా వుండాలంటే, దానికి శిక్షణ ఇవ్వాలి. పథ్యమైన ఆహారం ఇవ్వాలి. ఆరోగ్యమైన శరీరం అందంగా వుంటుంది. అలానే మనస్సుకూడా పరిణతిచెందిన పద్ధతిలో వుండాలంటే దానికి శిక్షణకావాలి. దానికి ఆహారం కావాలి. విశ్రాంతి కావాలి.

ఒకమనస్సు, అనుక్షణమూ ఏదో ఒకబాధతో రగులుతూ వుండటానికి కారణం, ఆ మనస్సుకి శిక్షణ లేకపోవటమే. మనస్సుని అదుపులో పెట్టగలగటం పెద్ద కష్టమైనపనే...అదెలా సాధ్యం అంటారా?

కన్నెపిల్ల దగ్గర్నించీ, కాటికి కాళ్ళుజాచిన అమ్మమ్మవరకూ కలలు కనటానికి వెనుదీయరు....

ఏ మాత్రం విశ్రాంతి దొరికినా, మనస్సు అనబడే ఈ గుర్రానికి కళ్ళెం వదులుతారు. అది పరిగెత్తి పరిగెత్తి అలసిపోతుంది. వీళ్ళూ అలసిపోతారు. చికాకు బయలుదేరుతుంది.

జానకి పదినిమిషాల్లో అమ్మాయి. కాలేజీలో పి. యు. సి. చదువుతోంది. క్లాసులో పాఠాలు శ్రద్ధగా వింటుంది.

ఎప్పుడూ ఇంతే—30

శంకర్



RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్న దైనవో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక పేటబిల్డింగ్స్, అజంపూరా రోడ్ నెట్ వర్క్, హైదరాబాద్ (దక్కన్) A.P

అందమునకు ఆరోగ్యమునకు

వసంత్ చందన సబ్బు

వసంత్ సోప్ వర్క్స్ లిమిటెడ్,
వసంత్ నగర్ & మదరాసు

నారసింహ లెహ్యాము

అంగారుతో చేరినది. మేహము. ఎక్కాక, విస్తృతవర్గరా హరించి బలము రక్తవృద్ధికలిగించును. 20 తు డబ్బీ రు. 3-8-0. పోస్టేజి రు.1-1-0

సి ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిశేపి (PO) నెల్లూరుజిల్లా

Mrs. A. V. N. COLLEGE,
Visakhapatnam.

మిసస్ ఎ.వి.యన్ కళాశాల శతవార్షికోత్సవములు 1960డిసెంబరులో జరుపుటకు శతవార్షికోత్సవ సంఘము తీర్మానించినది. ఈ యుత్సవముల సంపూర్ణ విజయము కళాశాల పూర్వ విద్యార్థులపై నాధారపడియున్నది. కావున పూర్వ విద్యార్థులందరును తాము (College & High School) చదివిన సంవత్సరములను, ప్రస్తుత వివరములను చిరునామాతో గూడ కళాశాల ప్రిన్సిపాలు గారి పేరత్వరలో పంపగోరుచున్నాను. ఉత్సవముల వివరములు మీ చిరునామాకు పంపబడును.

పాండ్రంగి నరసింగరావు B.A., B L.
విశాఖపట్టణం, 11-4-1960.
గౌరవ కార్యదర్శి, శతవార్షికోత్సవసంఘం

★ మనసున మల్లెలు ★

పత్రికలూ అవీ చదువుతుంది. రాత్రిపూట టేబిల్ లైటు వెలుగులో ఏ ఫిజిక్సో, కెమిస్ట్రీనో తెరిచి అలా కూర్చుంటుంది ...

ప్రక్క గదిలోనుంచి అమ్మా, బాన్నా మాట్లాడుకుంటూ వుంటారు...ఏ మనికి?

"మొన్న చూసిన సంబంధం బాగానే వుంది...అబ్బాయి కేదో పెద్ద ఉద్యోగమన్నారు. మూడువందలు జీతమన్నారు... అబ్బాయీ బాగా వేశన్నాడు...ఆ మూడు ముళ్ళూ పడితే..." అంటుంది అమ్మ...

బాన్న ఏదో చెప్పబోతూ వుంటాడు. జానకి అంతకిమించి ఇంక వినదు. ఆ పైన ఇక చదవదు:...

ఆ అమ్మాయి పడిస్తున్న "బాయిల్స్‌లా" అక్కడితో ఆ పేజీలలోనుంచి తిప్పకుని, ఒక కలల చిత్రం ఆమె కళ్ళముందు మెరుస్తుంది....

వివాహం, తియ్యని అనుభవాలూ. మనసులు కలుపుకుని హాయిగా ఏ స్వర్గానికో తేలిపోవటం. ఇలా ఇలా మనస్సు పరిగెడుతుంది. ఒక అందమైన కావ్యం జానకి కళ్ళముందు కదులుతుంది. జానకి ఇంక పాఠం చదవదు .. ఆ సంబంధం కుదిరిందా? జానకి కలలు నిజమయ్యాయా? అదంతా వెండి తెరకి చదివేక్షకుడు... నేను చెబుతాను వినండి...

ఆ అబ్బాయి కనిపం అయిన వేలు కట్నం కావాలంటాడు. జానకి బాన్న రెండోకూతురికి పెళ్ళి చెయ్యాలి. పెద్దబ్బాయికి చదువు చెప్పించాలి...ఇంకా ఎన్నెన్నో చెయ్యాలి. జానకి బాన్న దగ్గర అయినన్ని వేలు లేవు... మరికొంచెం చవగా దొరికే సంబంధం బాన్న చూస్తాడు. జానకి పెళ్ళౌతుంది. కాని ఆ అబ్బాయికి వెలకట్టూ డొందలు రావు... ఆ అబ్బాయి అంత అందగాడు కాదు... అతనికి తిల్లీ, తండ్రీ తమ్ముళ్ళూ వున్నారు. జానకి అత్తవారింటికి వెళుతుంది. ఏదో అసంతృప్తి... పెద్ద పెద్ద కలలు కని కనీ అలసిపోయిన జానకికి ఈ జీవితం నచ్చలేదు. ఏదో చిరాకు. మనస్సు ఎప్పుడూ ఏదో లోటుని సూచిస్తుంది. తనకి అమ్మా బాన్నా అన్యాయం చేశారనుకుంటుంది. ఇలా ఇలా ఇంకా ఎన్నో అనుకుంటుంది ఆమెకి సుఖంలేదు... ఆమె మూలంగా భర్తకి సుఖంలేదు...అంతా చీకటి...ఎక్కడ చూసినా ముళ్ళు...

దీనికంతకీ మూలకారణం జానకి అజ్ఞానం అంటారు. అవునా? పగటి కలలు కనటం ఒక పెద్ద జబ్బు. ఈ జబ్బుకి అలవాటుపడిన మనుష్యులు పోమరిపోతులైపోతారు...వీళ్ళ కలలకి పునాదులుండవు...ఇటుకలు, సున్నమూ, సిమెంటూ గట్టిగా వుండవు... అయినా పెద్ద రంగు రంగుల భవనం నిర్మించి వేస్తారు. అది ఒకవాడు నిలువునా కూలిపోతుకుంటుంది. బాన్న, కనీ....అంతా చీకటి ...అటువంటి మనసులకీ శిక్షణ కావాలి. ఆలోచనకీ, వివేకమూ కావాలి...

జానకి వివేకవతి అయిన పక్షంలో, తన తండ్రి ఆర్థిక స్థోమతుపై తన భవిష్యత్తు ఆధారపడి వుంటుందని తెలుసుకుని అంతంత కలలు కనకుండా మనస్సుని అదుపులోవుంచి దొరికిన దానితో సంతృప్తిపడి జీవితం సుఖవంతం చేసుకుని వుండును. మేడలు కూలిపోతేపోనీ...ఆ మేడలు కూలినచోట రెండు స్తంభాలపైన చిన్న పాక వేసుకుని దాని చుట్టూ పూలతోట పెంచుకుని నిర్మలంగా నిరాంబరంగా గడపగల వారెందరు? ఆ కుటీరంలో ఎంత సౌందర్యం దాగివుంది?

ఇంక జానకి సంగతి వదిలి వేయండి మరో మీనాక్షి సంగతి చెబుతాను...

మీనాక్షికి పాతికేళ్ళు...మధ్య తరగతి గృహిణి...మధ్యాహ్నం పన్నెండుగంటలకి పని పాటా ముగించుకుని మంచంమీద వడుంవాలుతుంది...

ఈమె పడుకోవటంతోటే, అంతకాలూ నిద్రపోతున్న మనస్సు లేచి కూచుని పని ప్రారంభిస్తుంది...

పక్కింటి పార్వతి పండక్కి కాశ్మీర్ సిల్కు చీర కొనుక్కుంది. వీళ్ళు దాని భర్తా కలిసి, సినిమా డార్జిలింగ్ మొదలైన పూళ్ళన్ని చూసేందుకు వెళ్ళారు...సుందరి మొన్నే యాభైరూపాయలు పెట్టి స్టీలు సామానులు కొన్నది...

వెధవది ఏమీలేనిది మీనాక్షి కొంపలోనే...ఎంతెంత జీతమూ చాలటంలేదు.. దీపావళికి చీర కొనవలేదు. సంక్రాంతికి పిల్లదానికి పట్టు పరికిణి కుట్టిస్తానని చెప్పి అలా నే మోసం చేశారు...ఇంటినిండా అన్ని ఇత్తడిసామాన్లే ... అందరి ఇళ్ళలోనూ వెండివాటికి మల్లే మెరిసిపోతూ నీ బతికిన్నాళ్ళుంటే... అందరూ పెబ్బదాచి ఆవూరూ ఈవూరూ చూపేందుకు వెళతారు. ఈ మీనాక్షి ముఖానికి యేమీలేదు...ఈ పండక్కి కంచిచీర కొనకపోతే వూరుకునేది లేదు...

మీనాక్షి మనస్సు ఇలా ఇలా పరిగెత్తి అలసి అలసి కుప్పలా కూలబడుతుంది. అసంతృప్తి. నిరసం. ఆఫీసునుంచి భర్తవస్తా . మీనాక్షి మంచినీళ్ళు ఇస్తుంది...ముఖంలో కాశాలూ, మిరియాలూ నూరుతుంది. పలకరిస్తే సాధింపులూ, దెప్పిపొడుపులూ. భర్త ఆ పంజరంలోనుంచి స్నేహితుల సంపులోని వెచ్చదనంకోసం అలానే వెళ్ళిపోతాడు. మీనాక్షికి ఇంకొంచెం కోపం...

మీ రడుగుతారు మీవాక్కీకి తన భర్త తనని పెళ్ళాయిన కొత్తల్లో అజంతా ఎల్లోరాలు చూపించిన సంగతి ఎందుకు జ్ఞాపకం రాదు? మొన్న కొనిపెట్టిన గడ్డాలే జరీ చీర సంగతి ఎందుకు జ్ఞాపకం రాదూ. ఆ మధ్యనే కూతురుకి పట్టించిన వెల్వెట్ ఫ్రాకు సంగతి ఎందుకు జ్ఞాపకం రాదు? తన ఇంట్లో వున్న నీలు పామనుసంగతి అసలు జ్ఞాపకమే రాదా? ఆ! ఆ సంగతి మీవాక్కీ నే అడగండి చెబుతుంది "అసంతృప్తి అనేజ్ఞానికి కారణమని నీకు తెలీదా మీ వాక్కీ?" అని అడగండి...ఆసంగతి నాకు తెలిస్తే నేనిలా ఎందుకు బాధపడతానూ?" అంటుంది.. ఉన్నదంతో తృప్తిపడి, సుఖంగా బ్రతికటం నేర్చుకున్నరోజున మీ వాక్కీ జీవితం పుష్పలబాటవుతుంది. కాదంటారా?

ఈ మీవాక్కీలాగే; కూతురుకి మంచి సంబంధాలు తేవాలనీ, అబ్బాయికి పెద్ద ఉద్యోగం రావాలనీ, తనని కూర్చోబెట్టి పని చేసి పెట్టే కోడలు రావాలని కలలుకనే పెద్దవాళ్ళ సంగతేమంటారు?

పురాణం వినడానికి వెళ్ళకుండా, కోడలు కొడుకుని ఎలా వశుడివి చేసుకుని ఆడిస్తుందో ఆలోచిస్తూ కూచునే అత్తగార్లు కూడా మీటే?

లైబ్రరీ పుస్తకం పుటలు తెరిచి అవతల అత్తగారూ ఆడబడుచూ తనగురించి ఏం కుట్రాడుకుంటున్నారా అని కాపులురిక్కించి చదివేవారి సంగతేమిటి?

ఇవన్నీ అవాంతరాలు చిహ్నాలు.

మీ వాక్కీ మనస్సుకి అంతిమపు విశ్రాంతి దొరకకూడదు. జాగరూకతతో తన చుట్టూ చూసుకుని తన పరిస్థితి తెలుసుకుని జీవితంలో గట్టిపడాలి...అలాగే పరోగీర్వాణి...ఇంకో పరిస్థితీనూ ... అసంతృప్తి అసూయా, నిరాశా నిస్పృహా మొదలైనవన్నీ మూడనికళ్ళతో కక్షుపైనచోట విరివిగా పెరుగుతాయి. వీటిని పెరగనివ్వకుండా వుండటానికి మనస్సుకి పగ్గాలు యివ్వాలి అంగుళం ఒక్కటి పుష్పకొలు దదనటం.. పరోక్షటి మనకి అనువైన ఏదో ఒక హాబీని అలవరుచుకోవం సంగీతం, చిత్రలేఖనం, కవనం అన్నీను.

ఏదో ఒక వ్యసనం లేని మనస్సు ఆలాగే ఆలోచనల్లో పడి కొట్టుమిటాడుతుంది... మనందరికీ ఎప్పుడో ఒకప్పుడు నిరాశలూ, అశాంతంగాలూ ఎదురౌతూనే వుంటయ్. వాన్నిటినీ ఎగద్రోసి జీవితంతో పోరాడుతూ మనందరికీ కావాలి. దీనికి వాటి కోసం అర్రలు పాచి మనస్సు కుళ్ళింపజేసుకోవడం అవివేకం.

ఎటువంటి మరుమల్లెవా జీవితంతో రాజీపడటం నేర్చుకోవాలి కొన్నికొన్ని సిద్ధాంతాలు ఎర్పరచుకుని పాటించటం నేర్చుకోవాలి అప్పుడు జీవితం సుఖప్రదమౌతుంది. ఉద్రేకం, ఆవేశం ఇలాంటివి సాధారణమైన వంతివరకూ అంచి వేసుకోవాలి కొంతకర్మజ్ఞానమూ, అనుభవమూ మేళవించి జీవితరథపు కొనసాగింపండి. అది అందమైన పనల అవుతుంది. అంగుళంలోని పాత్రలన్నీ పదిలమైనవి. సున్నితమైనవి చిక్కులూ చిటపటలూ వదిలివెయ్యండి... చిరునవ్వులూ, చిరువెన్నెలలూ వెదజల్లండి ... మనస్సులోని కల్మషాన్ని స్వచ్ఛతనీ కడిగివెయ్యండి. అక్కడ పెరిగిన కలుపుమొక్కలని పీకి పారెయ్యండి. ఆచోటలో ఒకే ఒక్క మల్లెమొక్క నాటి. దానికి సహనమూ, సంతృప్తీ, ధైర్యస్థైర్యమూ కలిగించి తయారు చేసిన నీరు పోయండి...

అది పెరుగుతుంది. పుష్పిస్తుంది ...పరిమళిస్తుంది. అందాలొలికిస్తుంది...

ఏవాడో కరిగిపోయిన కలలూ, విరిగిపోయిన ఆశలూ, చోరిన స్మృతులూగా మీ హృదయంలో నిలిచివుంటే, వాటిని శస్త్రచికిత్స చేసి కోసిపారెయ్యండి. కొత్త ఆశలు, కొత్త కలలూ మొలకెత్తనివ్వండి. జీవితం అందమైనది. జీవితంలో సౌందర్యం అనేగడుగునా దాగివుంది దాన్ని వదికి పలికి తిని సంతోషపడటం నేర్చుకున్నవాడు మనస్సునిండా సౌందర్యం అలుముకుంటుంది..."ఈ ప్రపంచం సౌందర్యనిలయం .. ఇక్కడ అసూయలు లేవు. ద్వేషాలు లేవు...బాధలు లేవు" అనుకునే ప్రపంచాన్ని మీ మనస్సులో సృష్టించుకోండి... ఆ సౌందర్య సామ్రాజ్యానికి మీరే మహారాణులు.

ఉబుసుపోక

చిత్రకారుడు: బి మనోహర్ బాబు, (కర్నూలు.)

మీలో ఎంతమంది ఆత్మ విమర్శ చేసుకుంటారు? ఎంతమంది తాము చేసిన పొరపాట్లని నిర్మొహమాటంగా వప్పుకుంటారు? ఎంతమంది చిత్తశుద్ధి కలిగి వుంటారు? మనమానవికి కీడు నివారించి ఎందుకు ఆలోచించకూడదు? మనస్సు ఆరోగ్యంగా వుండాలి శరీరారోగ్యం ఎంత ముఖ్యమో, మానసికారోగ్యం అంతకన్న ముఖ్యం. మీరు చేసిన పొరపాట్లని మీ మనస్సులో పదేదాచుకుని ఆ మనస్సుని ఒక స్టోర్ రూంగా తయారు చెయ్యకండి. ఏవేవో రమణీయాలూ, కీయాలతో మనస్సుని నింపకండి. మనో స్థైర్యం జీవితగమనానికి ముఖ్యమైన పరికరం

ప్రతిరాత్రీ నిద్రపోబోయే ముందు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోండి మీ రివ్వాళ ఎన్ని అబద్ధాలు ఆడారు? పిల్లలని ఎన్ని పార్లు కొట్టారు? తిట్టారు?

అన్ని అబద్ధాలు ఆడవన్నా? పిల్లలని అన్ని పార్లు తిట్టవచ్చా? పాధించి. గప్పి ఆయన మనస్సు పాడుచెయ్యవచ్చా? అన్నయ్యా వదినా సినీమాకి వెళ్ళారని మీ మనసులో చిన్న అసూయ రేగిందా? ఎందుకు రేగింది? అన్నయ్యకోడలుని అమ్మ ఎక్కువసేపు ఎత్తుకుందనీ, మీ అబ్బాయిని ఆడించలేదనీ మీ రెందుకు విసుక్కున్నారు? అత్తగారు మూర త్వరగా లేచి ఇవ్వనన్నారని మీ రెందుకు విసుక్కున్నారు? అమ్మ విసుక్కుంటే యేమని పూరుకు నేవారు? మీవారు వాళ్ళమ్మతో ఎక్కువసేపు మాటాడితే మీ రాయువతో పోటాటికి దిగుతారా? మీ అబ్బాయీ, కోడలూ, నవ్వుకుంటూ మాట్లాడుకుంటే మీరు చిరాకు పడిపోతారా? ఎందుకు? ఇలాంటి విషయాలగురించి ఒక్కసారి ఆలోచించండి. మనం చిన్న చిన్న విషయాలలో మన అల్పత్వాన్ని ఎలా బయట పెటుకుంటామో తెలుస్తుంది. ఈ అల్పత్వాన్ని జయించటానికి కృషిచెయ్యండి. మీ పొరపాట్లని మీరు వెంట వెంటనే గమనించి సరిదిద్దుకోవడం నేర్చుకోండి. మీ మనసులో మల్లెలు విరిసిస్తాయి. అవి దశదిశలా వ్యాపింపజేస్తాయి తిమ పరిమళాన్ని...ఆ మల్లియల సువాసన ఆఘ్రాణించటం నేర్చుకోండి. ప్రతి ఇంటేము మల్లెలుపందిరి...ప్రతి మనస్సులోనూ మల్లెపందిరి...అంతా సౌందర్యపూరితం. పరిమళభరితం. ఇక జీవిత సత్యం ★